క్లుప్తంగా

నర్సరీ పరిశీలన



నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్డీవో పీడీ శ్రీలతా రెడ్డి

రామడుగు : మండలకేంద్రంలోని నర్సరీని శనివారం డీఆర్డీవో పీడీ లెంకల శ్రీలతా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీల్లోని మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎల్పీవో హరికిషన్, ఎంపీడీవో భాస్కర్ రావు, ఎంపీవో రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ పంజాల ప్రమీల, పంచాయతీ కార్యదర్శి రేవంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ పంజాల జగన్మోహన్ గౌడ్, పలువురు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న సర్పంచ్

గంగాధర : మండలంలోని కాసారంలో సర్పంచ్ దామోదర్ ఉపాధిహామీ కూలీలకు శనివారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలు ఎండ తీవ్రతను తట్టుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

శంకరపట్నం : మండలంలోని ఏరడపల్లిలో శనివారం కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 200 మందికి వైద్యులు మదన్, మనోజ్ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఇన్‌చార్జి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

విరాళం అందజేత



సర్పంచ్, కమిటీ సభ్యులకు విరాళం అందిస్తున్న రఘునాథ రెడ్డి

చిగురుమామిడి : మండలంలోని గాగిరెడ్డిపల్లిలో వచ్చేనెల 12 నుంచి మూడు రోజుల పాటు జరిగే శ్రీలక్ష్మీ, భూలక్ష్మీ, (బొడ్రాయి ప్రతిష్ఠాపన) పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఇందుర్తికి చెందిన లక్ష్మీచారిటబుల్ ట్రస్టు చైర్మన్ గాదె రఘునాథ రెడ్డి తనవంతుగా రూ.10వేలను విరాళంగా గ్రామపంచాయతీ పాలకవర్గానికి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, సింగిరెడ్డి రాజిరెడ్డి, రాజయ్య, వెంకటేశ్, కూన లింగం, శంకరయ్య, లింగయ్య, ఎల్లయ్య, మంద శ్రీనివాస్, అనిల్‌యాదవ్, తిరుపతి, నరాల రాజయ్య, తదితరులున్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

చొప్పదండి: పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ శనివారం పరిశీలించారు. ఏడు, ఎనిమిదవ వార్డులలో చెత్త తరలింపు ప్రక్రియను పరిశీలించి రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌ను వారు ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, మేనేజర్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్ పాల్గొన్నారు.

చీరల పంపిణీ

సైదాపూర్: మండలంలోని రాములపల్లిలో శనివారం హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరల పంపిణీ చేశారు. 15 ఏళ్లగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేస్తున్నామని ట్రస్టు నిర్వాహకుడు జగదీశ్వర్ తెలిపారు. గ్రామంలో 50 మంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేశామని తెలిపారు.

ఘనపూర్‌లో బీరప్ప ఉత్సవాలు

సైదాపూర్ : మండలంలోని ఘనపూర్‌లో బీరప్ప కల్యాణోత్సవ వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. కురుమల ఆరాధ్య దైవం బీరప్ప, కమరావతి కల్యాణోత్సవ వేడుకల్లో భాగంగా ఒగ్గుడోలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామ కురుమలు, పూజారులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్

- కొనసాగుతున్న పనులు
- పర్యవేక్షిస్తున్న అధికారులు, సర్పంచులు
- ఈనెల 23 వరకు కొనసాగింపు



మంగళపల్లిలో చెత్త తొలగిస్తున్న కార్మికులు

చొప్పదండి : వర్షాకాలం ముందు గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. పల్లె ప్రగతిలో భాగంగా వారంరోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించేందుకు ఈనెల 17 నుంచి గ్రామాల్లో చెత్త తరలింపు ప్రక్రియ మొదలైంది. పారిశుధ్య కార్యక్రమాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించడంతో గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారు. ఇందుకు పంచాయతీ సిబ్బందితో పాటు, ప్రత్యేకంగా కూలీలను నియమించారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, మండల, జిల్లాస్థాయి అధికారులు రోజువారీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 23 వరకు ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టేందుకు కిందిస్థాయి సిబ్బందికి సూచనలు తగు జారీచేశారు.

పిచ్చిమొక్కల తొలగింపు..

గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్ల వెంబడి పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దీంతో ప్రత్యేకంగా కూలీలను నియమించి మొక్కల తొలగింపును చేపట్టారు. గ్రామాల్లో ఇంటింటా సందర్శించి ఉపయోగంలో లేని వస్తువులు, చెత్తకుప్పలు, వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా తొలగిస్తున్నారు. ఇళ్లలోని నీరు బయటకు రాకుండా మ్యాజిక్ సోక్‌పిట్‌లు, కిచెన్ గార్డెన్లు నిర్మించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. వర్షాకాలంలో నీరు నిల్వకుండా లోతట్టు ప్రాంతాల్లో మట్టిని నింపుతామని, ఎప్పటికప్పుడు శుభ్రతపై దృష్టిసారించినట్లు అధికారులు చెబుతున్నారు.

పనులు పర్యవేక్షిస్తున్నాం



ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి గ్రామాల్లో చెత్త తొలగింపు, వ్యర్థాల తరలింపు వంటి పనులు నిర్వహిస్తున్నాం. అన్నిగ్రామాల్లో జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తున్నాం. వర్షాకాలంలో వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం.

– రాజగోపాల్, ఎంపీవో, చొప్పదండి

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్ అనంతరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న డీలర్లు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీలర్లు

గన్నేరువరం : రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం తహసీల్దార్ అనంతరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మహేశ్‌కు వినతిపత్రం అందజేశారు. రేషన్ డీలర్లకు ప్రతినెలా గౌరవ వేతనం అందించాలని కోరారు. సమస్యలపై మంత్రి గంగుల కమలాకర్ ఈనెల 22వ చర్చలకు పిలిచారని, తమకు న్యాయం జరగకపోతే జూన్ 5నుంచి సమ్మె చేయనున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు చింతల సంపత్, ప్రధాన కార్యదర్శి చాడ బాపి, బిట్ల రమేశ్, పద్మ, గాలి అంజయ్య, శంకరాచారి, బాలయ్య, రమేశ్, ఆయాగ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..

మానకొండూర్ రూరల్ : రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దార్ లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇక్కడ నర్సయ్య, రవీందర్, లక్ష్మీరాజం, మల్లేశం, భూంరావు, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం : గౌరవవేతనం పెంచాలని రేషన్ డీలర్లు తహసీల్దార్ శ్రీనివాస్ రావుకు సమ్మె నోటీస్‌ను అందించారు. జూన్ 5లోపు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, రాజు, పర్శరాములు, తదితరులున్నారు.

చిగురుమామిడిలో..

చిగురుమామిడి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల రేషన్‌డీలర్లు తహసీల్దార్ ముబీన్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. వచ్చేనెల 5వ లోపు తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తామన్నారు. ఇక్కడ అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్, సభ్యులు ఎం.కొంరయ్య, ఎస్ మధు, బి భద్రయ్య, బి.చంద్రయ్య, పలువురు ఉన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

చొప్పదండి : మండలంలోని కొలిమికుంటలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఫీడర్ చానల్, డ్రైనేజీకి రూ. 50 లక్షలు, వీధి దీపాలకు రూ.10 లక్షలు, ఓపెన్ జిమ్ నిర్మాణానికి రూ. 5 లక్షలు, అంతర్గత సీసీరోడ్లకు రూ. 10 లక్షలు, సీడీపీ నిధుల నుంచి అంబేడ్కర్ భవన నిర్మాణానికి రూ. 3లక్షలు, వైకుంఠ ధామానికి రూ. 2.50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఎస్డీపీ నిధుల నుంచి మహిళా భవనానికి రూ. 4 లక్షలు, మున్నూరు కాపు సంఘానికి రూ.4 లక్షలు, సీసీరోడ్డుకు రూ.2 లక్షలు, ఉపాధి హామీ పథకం నుంచి సీసీ రోడ్డు పనులకు రూ. 20 లక్షలు, రూ. 30 లక్షలతో పీఏసీఎస్ గోదాం నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. రూ. కోటిన్నరతో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్

గంగాధర : మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామానికి చెందిన బొమ్మరవేని రవి కొన్నిరోజుల క్రితం మృతిచెందాడు. భార్య విజయ కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తోంది. కుతురు శృతి వివాహం నిశ్చయం కావడంతో సర్పంచ్ కంకణాల విజయేందర్ రెడ్డి పుస్తె మెట్టెలకు కోసం రూ. 19,వేలు ఆర్థికసాయంగా అందజేశారు.

మల్లాపూర్‌లో..

గంగాధర : మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన కొలిపాక లక్ష్మీ అనారోగ్యంతో మృతిచెందగా గ్రామానికి చెందిన తూడి లచ్చయ్య యువసేన సభ్యులు రూ. 5వేల నగదు, 25 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత



ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక

హుజూరాబాద్ : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. శనివారం పట్టణంలోని 30వ వార్డులో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈనెల 27 వరకు అన్నివార్డుల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూస్, రీసైక్లింగ్) షెల్టర్‌ను ప్రారంభించారు. ప్లాస్టిక్ వస్తువులను రీసైక్లింగ్ చేయటం, పాత దుస్తులు, పాదరక్షలు, పాత పుస్తకాలను ఎన్‌జీవోల ద్వారా అనాథ ఆశ్రయాలకు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేశ్, హెల్త్ అసిస్టెంట్ ఎం. కిషన్ రావు, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ వినయ్ కుమార్, శానిటరీ జవాన్లు రమేశ్, రాజు అనిల్, వార్డు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులతో ప్రజాప్రతినిధులు, నాయకులు

హుజూరాబాద్ రూరల్ : మండలంలోని శాలపల్లి –ఇంద్రనగర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగెం ఐలయ్య అధ్యక్షతన బీఆర్ఎస్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా తోట సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా బండి సాయికృష్ణ, విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా ఆరెపల్లి తేజ, సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఈదునూరి రాజేశ్, రైతు కమిటీ అధ్యక్షుడిగా కాల్వ సాంబశివారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా పోలోజు రంజిత్ ఎన్నికయ్యారు. ఇక్కడ సీనియర్ నాయకులు తొగరు భిక్షపతి, సర్పంచ్ కోడిగుటి శారద ప్రవీణ్, ఎంపీటీసీ గద్దల లలిత, జయరాజ్, ఉమాపతిరావు, జీవన్ తదితరులున్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు



క్షీరాభిషేకంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

చొప్పదండి : కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తోందని డీసీసీ వర్కింగ్ ప్రెజిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కురుమ చైతన్య సమితి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కర్ణాటక సీఎంగా సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారం చేయడంపై సోనియా, సిద్ధరామయ్య చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి సంబరాలు జరిపారు. మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షుడు ముద్దం తిరుపతి గౌడ్, కొత్తూరి మహేశ్, కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, గుర్రం రమేశ్ గౌడ్, మావురం రాములు, నిజానపురం చందు, సంబోజి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

చెంద్రాపూర్‌లో..

రామడుగు : కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య ప్రమాణ స్వీకారం చేయడంతో మండలంలోని రాం చెంద్రాపూర్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతరం సిద్ధరామయ్య చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ఆధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, నాయకులు రాజేశ్, అంజయ్య, మల్లేశం, కుర్మసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

హుజూరాబాద్ : వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆలనాపాలనా చూడని వారిపై వయోవృద్ధులు సీనియర్ సిటిజన్లు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆర్డీవో హరిసింగ్ అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఆన్‌లైన్ ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వయో వృద్ధులకు సత్వరమే న్యాయం జరగాలన్న ఉద్దేశంతో ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేస్తే 90 రోజుల్లో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీలుగ విత్తనాలు పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ తిరుపతి రెడ్డి

సైదాపూర్ : జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరమున్న రైతులు వెన్కెపల్లి విశాల సహకార సంఘంలో సంప్రదించాలని సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి కోరారు. శనివారం విత్తనాల పంపిణీ ప్రారంభించారు. జీలుగ 30 కిలోలకు రూ.850, 1010, 25 కిలోలకు రూ. 885 చెల్లించాలన్నారు. అవసరం ఉన్న రైతులు ఆధార్ కార్డు పాసుబుక్ జిరాక్స్ తీసుకురావాలని సూచించారు. సీఈవో శ్రీధర్, సిబ్బంది, రైతులు ఉన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



సమ్మేళనంలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

సైదాపూర్ : మండలంలోని రాయికల్ గ్రామానికి చెందిన 1995–96 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం హన్మకొండలోని ల్యాండ్ మార్క్ హోటల్‌లో జరిగింది. బొమ్మకల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన వీరంతా ఒకేచోట కలుసుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

వినోద్‌కుమార్‌ను కలిసిన బీఆర్ఎస్ యూత్ నాయకులు



బోయినపల్లి వినోద్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

హుజూరాబాద్ : జిల్లాకేంద్రంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్‌ను శనివారం బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్‌చార్జి తొగరు శివకృష్ణతో పాటు పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ అనుబంధ కమిటీల వివరాలు, పలు అంశాలపై చర్చించారు

కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

- ఏవో గోవర్ధన్ రెడ్డి



మాట్లాడుతున్న ఏవో గోవర్ధన్‌రెడ్డి

జమ్మికుంట : కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఏవో గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంట క్లస్టర్‌లోని రైతు వేదికలో ఫర్టిలైజర్స్ డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా కల్తీ విత్తనాలు అమ్మితే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో సీఐ రమేశ్, ఏఈవోలు లక్ష్మణ్, రాం ప్రసాద్, హర్టికల్చర్ ఆధికారి ఐలయ్య, ఫర్టిలైజర్స్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట : నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై తోట తిరుపతి హెచ్చరించారు. శనివారం మండలకేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ, పోలీస్, రెవెన్యూశాఖల ఆధ్వర్యంలో విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా రశీదు తీసుకోవాలని సూచించారు. దుకాణాల్లో విత్తన నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి గుర్రం రజిత, ఆర్ఐ రవి, ఏఈఓలు తిరుపతి, మానిక, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

'వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తాం'



పనులను పరిశీలిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట : మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి 19, 21వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 27 వరకు శానిటేషన్ పనులు కొనసాగుతాయన్నారు. ఆయా వార్డుల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, మేనేజర్ భూపాల్ రెడ్డి, డీఈ ప్రభాకర్, అధికారులు వాణీ, సదానందం, భాస్కర్, కిరణ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ కేంద్రం ప్రారంభం

జమ్మికుంట: పట్టణ పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీయూస్, రిసైకిల్) కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వార్డులో తాత్కాలిక, పర్మినెంట్ ఆర్ఆర్ఆర్ సెంటర్లు ఉంటాయని, ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, మేనేజర్ రాం భూపాల్ రెడ్డి, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సరిత

కొత్తపల్లి: కొత్తపల్లి మండలం ఎలగందుల మోడల్ స్కూల్‌కు చెందిన 16 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వి.సరిత తెలిపారు. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను ఎస్ఎంసీ చైర్మన్ దూలం సుధాకర్‌తో కలిసి శనివారం ఆమె అభినందించారు. జిల్లాలోనే అత్యధికంగా 16 మంది మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికై పాఠశాలలో మొదటిస్థానం, రాష్ట్రంలోనే 5వ స్థానంలో నిలిచారని తెలిపారు. ఏటా నిర్వహించే ఈ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పరీక్షకు అత్యధిక విద్యార్థులు ఎంపికవుతూ ఎలగందుల మోడల్ స్కూల్ జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వంగా ఉందన్నారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు, ఎంఈఓ మధుసూధనాచారి, ఎన్ఎంఎంఎస్ ఇన్‌చార్జి తుమ్మ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.